R.No.M.3152 Estd. 1930.

జమీన్‌రైతు

ZAMIN RYOT
NELLORE . .

సంపుటం 15 సంచిక 3 | శుక్రవారం 21—1—44 నెల్లూరు. | వెల 0—1—6.

లోకాభిరామాయణం

మండీ జగన్నాథం

అమెరికావాడి "క్రిస్ట్‌మా దేమాట"

ఎంకి పాటే పాట!

అహా, సామ్రాజ్యవిరోధి కథకు సామ్రాజ్య ప్రేయసి యమ్యోగదా!

* * *

కెనడాకు వద్దన్నా వస్తున్నారు. వాండ్లువద్దంటే మనం వాళ్ల దేశాలలో అడుగుపెట్టలేముగాని, మనం వద్దంటే వాండ్లు ఆగుతారా! రాజకీయం, తర్వాత, పౌరంటిరంగుమాటే చెబుతానుమండు.

కేసి నియామకం మనకు అవమానకరంఅని అంటాడు నైటానరబిల్ శాస్త్రీజీ. యుద్ధమయంలో కూడా, పెద్దయినా, మానం-అవమానం గణించవచ్చునా?

ఇంతకూ ఏంచేసినా వాండ్లకు చెల్లుతుంది, మనకు చెల్లదు. మనుపు కెనడా వారేంచేశారు?

1913 లో "అంతరాయం లేకుండా ప్రయాణం" అర్డరును కెనడా ప్రివికౌన్సిల్ శాసించింది. ఈఆర్డర్‌ప్రకారం, కెనడాకు ఇండియానుండి నేరుగా టిక్కెట్టుకొనుక్కుని వెళ్ళితేగాని మనం కెనడా ప్రవేశించలేము. నేరుగా టిక్కెట్లుయివ్వరు. సరాసరి ప్రయాణానికి ఓడలవాండ్లు పూనీపడరు. ఇందువల్ల కొత్తవారు కెనడాకు వెళ్ళలేంపోవడమే గాక, అక్కడవుండిన భారతీయులు సైతం సంసారములను తెచ్చుకోడానికి వీలులేకపోయింది.

ఈసంగతి ఆసంవత్సరం కరాచీలో జరిగిన 28 వ కాంగ్రెసు మహాసభలో చర్చకువచ్చింది. కెనడా ప్రివికౌన్సిల్ పై ఖ రీ ని ఖండిస్తూ సభలోతీర్మానించారు. ఆతీర్మానంవల్ల కెనడాకు ఏమాత్రమైనా కలగలేదు.

కెనడాలోని భారతీయులు వారిలో అనేకులు సిక్కులు, పంజాబీలు, కొమగతమారు, అనేనామ చేయంగల ఓడలో దేశానికి బయలుదేరి వచ్చారు. ఆసిక్కులు అనేకులు గదర్‌పార్టీవారని, రాజకీయ లని, జర్మనులలో కలసి కుట్రలు పన్నినారని ప్రభుత్వం అనుమానించి వాళ్ళందరిని జైళ్లలో కుక్కింది.

కెనడా ప్రివికౌన్సిల్ ఆర్డరును సమర్థించుకుంటూ కెనడా మంత్రులలో ఒకరుగావించిన ప్రకటన చాలాప్రాముఖ్యంగలది. అప్రకటనలోని ఆసకరవాదం ఆరిముఖ్యము. ఇవీఆయనమాటలు: భారతదేశంనుండి ఇక్కడికి వచ్చినవారిలో కులతత్వం నెలకొంది. తిరిగిదేశంవెళ్ళి పిండ్ల కొరకేసి, అక్కడా కులతత్వాన్ని నిర్మూలిస్తారు. కులతత్వంపోవడం ఉత్తరోత్తర మంచిదేగాని, ఇప్పుడునశిపోతే దానివల్ల రాజకీయంగా చాలా ప్రమాదముందనుకుంది.

"అర్జకలోకం ఆరంభమవుతుంది."

మాదాకా మనదేశంలో శాంతిని కాపాడే ఇండియామంత్రి ఒకరేగాడు, కెనడా మంత్రులంతా అదేధ్యానం. ఆదినిదేశాలన్నిటికి ఆధ్యానం, మాతృభూమి (లేక మాతృభూమి) లోకలిని ఇండియాలో భాగానికిరావచ్చు!

* * *

మాంచేసారా (మంత్రిత్వం వెలిగించారు) ఇంగ్లాలో విశ్వంబంగారకుర్ణ ఫుండగా, ఒకవరలో

మధురమైన గానం వినిపించింది. ఇంతశ్రావ్యంగా పాడిందివరా అని విచారించలోకే అక్కడి గ్రామీణులు నైతుజనం. "పాట లేకపోదాదుగానీ ఈపాటవాళ్లెవరో ఎఱుగుదురా?"

"మాకే మెయిర, దాబయ్యా, వేదురాస్తే మా కేమీ పాట వాగుందిగన్ను పాడుకుంటున్నాము".

మీరాదేవి, కబీరుకీర్తనలను జనం పాడుకుంటూ వుంటారు. కీర్తనలకర్తల పలానాలని పాడుకునే వారిలో నూటికి 90 మంది ఎఱుగరు.

ఇంతకూ ఆపాట ఎవరిదైవుంటుందని మీరూహా? కీర్తిశేషుడుగాకమునుపే, ఆ చంద్రతారార్కం కీర్తి వహించిన రవీంద్రుడివిరచించినది.

జనవరి 26
స్వాతంత్ర్య దినోత్సవము

15 సంవత్సరాల క్రిందట, అఖిలభారత కాంగ్రెసు మహాసభ భారతదేశ గమ్యస్థానం సంపూర్ణ స్వాతంత్ర్యంఅని ప్రకటించింది. అనాటినుండి ప్రతి జనవరి 26 తేది భారతస్వాతంత్ర్య శపథం తీసుకుంటూన్నాము. ఈ 15 సంవత్సరాలలో మన జాతీయ కయ సాధనకు మహాత్ముని నాయకత్వమున నాల్గు పోరాటాలు జరిపాము. కాని యింకా మన గమ్యస్థానం చేరుకోలేకపోయాం.

కనీసం యీస్వాతంత్ర్య దినోత్సవమైనా, స్వేచ్ఛా వాతావరణంలో, స్వతంత్ర భారతదేశంలో జరుపుకోగలమని అనిందాం . కాని అది నేరూర్చుకోలేకపోయాం. అందువల్లనే నాళ్ళడు ఖాన్‌సాహెబ్ చెప్పినట్లు "స్వాతంత్ర్య సంపాదనకు పోరాడుతాం." ఆగస్టుతీర్మాన ఆశయసాధనకు ఆ తీర్మానం ననుసరించి నిరంతరకృషిచేస్తాం. మన నాయకులు స్వాతంత్ర్యసంపాదనకు చూపినమార్గమదే. వేరుమార్గం లేదు. ఆమార్గమును విడనాడాలని చెప్పేవారంతా ఖాన్‌సాహెబ్‌జీ చెప్పినట్లు "సామ్రాజ్యవాదఏజంట్లే." ఆగస్టుమార్గం వదలిచెప్పేవారు భారతస్వాతంత్ర్య విద్రోహులే. మహాత్ముని పీఠంపై దొంగపోటుపొడిచే దేశద్రోహులే.

నాయకులంతా జైళ్లలోవున్న యీ ఆదనులో, నాయకులు నిర్ణయించిన స్వతంత్రమార్గము ననుసరించక మరోవిధంగా ప్రవర్తించటం, స్వాతంత్ర్య శపథంలో యీ కర్తవ్యాలనుయమున మార్పులు చేయటం స్వాతంత్ర్య వంచననే. కాని మన స్వాతంత్ర్య శపథంలో ఆగస్టుధ్యేయం విడనాడు మేమిటూ రూపూ అనుసరించరాదు. —ప్రేమ్యకార్.

వనగణింపబడే స్థితికి వచ్చిన ఇప్పటి రషియా సీమన్ని అంగీకరించదు. ఆ ప్రకటనకే 17 తేదీ అస్తవరినాడు రషియా ప్రభుత్వం అధికారముగా తెల్పినది, పోలాండు జర్మనీతోచేరి రషియాకు వ్యతిరేకంగా అంతకుముందు దర్పచేసినది. రషియావారితో మిత్రత్వాన్ని 1939 సం.లో పాటించలేదు. అట్లాంటప్పుడు మేము చెప్పినమాటచెప్ప మరే యేమీ వారిక్కి చెల్లదు ! అని గుర్తుంచుక్కు ప్రకటనచేసింది. లండనులోని పోలాండునాయకులు దీనికి విరుద్ధాభిప్రాయం చెందారు. మిత్రమండలిలో కొంత అసంతృప్తి ఏర్పడింది. రషియా పోలాండులమధ్య రాజీ కుదర్చడానికి శాయశక్తులా ప్రయత్నిస్తామని 17 తేదీనాడు కార్డెల్ హల్ అమెరికా కాంగ్రెస్కు ప్రకటించినాడు. మొరాకోలో చిగాల్‌తో చర్చచేయాల్సిన చర్చిలుప్రధాని వారా ఇంకా ఏమీ ప్రకటనరాలేదు. పోలాండు ఆలోచనకు వద్దలో ఫలితమిస్తుంది.

ఇటలీ రంగంలో

ఇక్కడ యుద్ధం చాల మందంగా జరుగుతున్నది. అవకాశం ఏర్పడినప్పుడల్లా జర్మనులను పుటం పెడుతున్నామని మిత్రమండలి సేనలప్రకటనలు తెలుపుతున్నవి. ఉత్తరంగా కాసినో కేసుకుకు ఇంకా రెండు మైళ్ళదూరంలో మనవాళ్లు యుద్ధంచేస్తున్నారు. అంతకన్నా ఇక్కడ చెప్పదగినవి ఏమీలేవు. ఈ ప్రాంతాలను అధారంచేసుకొని జర్మనులు ఏంచరాలపై మనసేనలు దాడులు జరుపుతున్నవి. త్వరలో ఏదో మూడవచ్చునని ఒక విశ్వాసనేనాని అంటున్నారు.

పసిఫిక్ రంగం

బర్మాలో మన సేనలు ముందుకు సాగుతున్నవి. మయా పర్వతప్రాంతంలో కొంత పురోగమనం జరిగింది. మాసగ్‌దాను మనవాళ్లపట్టుకొని అంతకుపైగా 2 మైళ్లలోవుండే న్యాంగ్‌యాంగ్‌ను వశపరచుకొన్నారు. న్యూగినీప్రాంతంలో బావాకా దీవకల్పమంతా క్రమక్రమంగా మిత్రమండలిసేనలు ఆక్రమించుకుంటున్నవి. రాపియుంగ్‌పై బాంబులు వేయటం రాబోల్‌క్రీపంలోని జపాన్ సేనలపై అకస్మాత్తుగా ఒత్తిడిచేయటం, మార్షల్‌దీవులపై బాంబువర్షాలు కురిపించటం, ఇవి తప్పితే ఈ రంగంలో ఇంకే విశేషాలున్నవి? అయితే జపానువారికి ముందున్నది ముసుగన్నసంగతి అనిమిత్రమండలివారు ప్రకటనచేస్తున్నారు. గతవారంలోనమావేశంలో చైనాప్రధాన నాయకుడు చాంగ్‌కేషేక్‌యున్నూ, చర్చిలు ప్రధాని కిన్నీ మధ్య, జపానును చైనా సైనికులే సంపడం విషయమై ప్రస్తావన జరిగిందని తెలుస్తున్నది. అంతే ప్రాచ్యరంగంలో జపానీయులకు ఎదిరినాయకులుగా చైనా ఉండవలయునని మిత్రమండలి అభిప్రాయం.



(మా అంతర్జాతీయ విలేఖరి)

రషియా రంగం

ఈవారంలో యుద్ధమంతాకూడా రషియా రంగంలోనే అని నొక్కి చెప్పవచ్చు. విటబెస్క్‌నుండి కిరోవొగ్రాడ్‌వరకూ ఒక్కుమ్మడిగా జరుగుతూండే ఈ యుద్ధఫలితంగా ప్రాత పోలాండులోనికి చొచ్చుకొని పోవడం ఏర్పడింది. ఇంక కొన్ని వారముల లోపుగా జర్మనుదేశ హద్దులకు రషియన్లు ఎత్తిపోవగలరని మనం అనుకోతగినంత తీవ్రముగ యుద్ధం జరుగుతూంది. బగ్‌నదీతీరాన్ని దాటి విన్నిట్సాకు చుట్టుగావచ్చిన రషియన్లు హోరాహోరిగ యుద్ధం సాగిస్తున్నారు. ఉత్తర రషియారంగానికి దక్షిణపుకొనలో ఉండే నోవోసొకోలానికి అనే ప్రదేశానికి రషియన్లు పురోగమిస్తున్నారు. ఈప్రదేశం నెవెల్‌నకు 25 మైళ్లదూరంలోనూ రషియన్ల స్వాధీనంలో ఉండే వెలూకీలుకి పశ్చిమంగా 10 మైళ్ళ దూరంలోనున్నది. ఇక్కడ లెనిన్‌గ్రాడ్‌కు పొయ్యే రైలుమార్గాన్ని వశపరచుకోవడంచేత నల్లసముద్రంపై ఉండే రేవుపట్టణం అలెనవరిస్థాంకుడుం ఒడెస్సాకు పొయ్యేమార్గం కీలకం రషియన్లకు అందుతుందన్న మాట. ఉక్రేనియాప్రాంతంలో కీయవ్‌నకు పశ్చిమంగా ఉండే ప్రిపెట్ ప్రదేశంలో రషియన్ల ఒత్తిడి అత్యధికంగా ఉంది. విప్ప్ పట్టణాన్ని రషియన్లు ప్రవేశిస్తున్నారు. ఈరంగంలో జర్మనుసేనాని మాన్‌స్టీన్ ఫార్రింగ్రాడ్‌తో కుప్పించినపద్ధతిలో సేనలని, యుద్ధసామగ్రిని వినియోగించి రషియన్లను అరికట్ట తున్నాడు. రషియన్లకు ఈరంగంలో ఎదురైన పెద్ద జర్మన్ ప్రయసదూరంలో లభించడం కావంతా, దండిసేయవలసిందని హుకుం జారీ అయివున్నది. క్రైమియారంగంలోకూడా యుద్ధసంక్షోభాలు ఘోరమాగానే వున్నది. కెర్చిలో రషియనుసేనలు జర్మను సైనికదళాలను వెనుకకునెట్టి శత్రుపునష్టం చేస్తున్నాయి. ఈ ప్రాంతం యుద్ధవశ్యంలో "క్రైమియా రంగంలో ప్రస్తుతం రషియన్లు తీసినదెబ్బ చాల బలవత్తరమైనది. జర్మను స్థావరములపై అగ్నివర్షం కురిపిస్తున్నవి. పిరంగిదళాలు 10 వేల గ్రెనేడులను విసిరివేస్తున్నవి. జర్మనులు ఆపినస్థలమైతేం మరతుపాకులను పెట్టి పారిపోతున్నారు. కీలకముకైన కొన్ని ఉన్నత ప్రదేశములు సోవియట్ సేనల వశగతమైనవి" అని ఒక జర్మను వార్తాకారుడు చెప్పినాడు. దీనిఫలితం హిట్లరుకు గొప్పనష్టం కలిగించగలదు. ఇదేరీతిగా రషియన్లు యుద్ధంసాగించినట్లయితే జర్మనీయుద్ధం జర్మనీలోనే మిక్కిలిక్లిష్టపరిస్థితులలో జరుగగలదు. అప్పుడే జర్మనీకి ఉత్తరానగాఉండే బల్గేరియా ప్రధాన నగరంలోని జనులు చాల్ని భీతిచేత పోతున్నారు. యుగోస్లేవియాలో జర్మనుసేనలను జనరల్ టిటో సేనలు ఎదిరించి పోరు తీవ్రంగా సాగిస్తున్నవి.

మిత్రమండలిలోగల కొన్నిచిక్కులు

ఇవన్నీ ఇట్లుండగా రషియాకు, మిత్రమండలిలో చేరిన ఇతర మరనా రాజ్యాలకూ మధ్య భేదాభిప్రాయం కలిగినట్లు అంతటనేన్నేవియుట్నాలు కొన్ని జరుగుతున్నవి. ప్రఖ్యాత ఆంగ్లనాయకులు జర్మనీ అధికారి వాన్ రిబ్బన్‌ట్రాప్‌తో రహస్యముగా సమావేశమయి ఒక రాజీవిషయమై ప్రసంగించినట్లు ఒక గాలివార్త మాస్కోలోని ప్రావ్దాపత్రికగుండావచ్చింది. వెంటనే ఇదెన్నీ అబద్ధం ఇట్లాంటి విరివార్తలనమ్మనక్కరలేదని విఖ్యాత మిత్రమండలినాయకులు ప్రకటనచేశారు. ఇదికాక రషియా-పోలాండు ప్రభుత్వాలమధ్య జరిగే వివాదం కొంతఅంది. 1939 సం॥ పోలాండు సరిహద్దులను రషియన్లు పాటించవలసిన పోలాండు ప్రభుత్వమని లండనులోనినాయకులు చెప్పినారు. 1919 సం॥లో కర్జను నియమించినదిన హద్దులని ఒప్పుకోవడమే కాకుండా పోలాండుచేసినట్లు అధికారానికి ఉండే ప్రదేశాన్ని పోలాండు అదీనంలో ఉంచుతామని అన్నారు. యూనియన్‌కు అర్పించే మిత్రపక్షవాదం చేయబడినది. బీఘ్రికారం వైట్‌రషియా, ఉక్రేనియా ప్రాంతములలోని పోలాండువారికి తెలుపుకు. కాని 1920 లో సైన్యాలు పీయిముస్ని పెట్టి పోలాండువారు ఈ ప్రాంతాలను ఆక్రమించి తమదేశంలో చేర్చుకొన్నారు. తరువాత జరిగిన రిగా ఒడంబడికలో పోలాండు యొక్కహద్దులు నియామకం జరిగి ప్రస్తుతం రషియా ఏర్పడింది. ఆ సమయంలో రషియా బలహీనంగా ఉండటంచేత దానికి మ్రొగ్గింది. కాని యుద్ధవిజేతలు తిరిగి యూరోపు నిర్మాణంలో

శ్రీ రమణాశ్రమంలో
రమణమహర్షి జయంతి

10.1.44 తేదీ తిరువణ్ణామలైలో శ్రీ రమణాశ్రమమునందు "భగవాన్" శ్రీ రమణమహర్షులవారి జయంతి మహోత్సవముగ జరిగినది. 'భగవానులు' గారి పూజార్థం ఆదినం దేశంలోని-కాదు ప్రపంచంలోని వివిధప్రాంతములనుండి భగవద్భక్తులు నానాజాతులవారందరూ విచ్చేశారు. సుమారు 5 వేలమందికి తుష్టిగా అన్నదానం జరిగింది.

ఒక ముఖ్యవిశేషం: లోకంలోని సకలజాతుల మతములవారికి సర్వేశ్వరుడు కొలువుమూల శ్రీ రమణ భగవానులుగారి ఆశ్రమమందు సాక్షాత్కరించింది. పూజా-సేవా సమయంలోనూ ఆయుంతనుండి, భోజనసమయంలో: దాక్షిణా హిందువువ్రక్కన లోకి అమ్మవారు - ఆయన ప్రక్కన మంగళరామయ్యా. ఆయనప్రక్క ఇంగ్లీషు దొరసాని - ఆయనప్రక్కన మహమ్మదీయుడు - అమెరికను ఆ మె రి కా స్త్రీ - ఆయమ్మప్రక్కన నాయుడుగారు - ఆయన ప్రక్కన హరిజనుడు - ఇక నెదర్లదను మీరే పూహించుకోండి. పీఠంపైనే వరుసలు వెలసినవారు, మొదలి గుమాస్తాలు, హైస్కూల్ విద్యార్థులు, నేను-ఇంకొకరు, ఆనీమయ, ఇటువంటి శాంతమూర్తుల యాశ్రమమందు మన్మునుగూడ చేర్చు. ప్రాచ్యపాశ్చాత్య వివిధజాతులు మతములు ఒకటై ఆ యాశ్రమమందు యీ ప్రతిరూపం సాగుతూంది. 'భగవానుల' కరుణ మహర్షులు అందరిని సంరక్షించుచున్నారు.

మహర్షులవారు పయిమాటలను ఆరోగ్యంగాకోన్నారు. మిత్రమండలిలు జర్మనీ — మా. వి.

జమీన్ రైతు

21—1—44

అనాలోచితము

రాష్ట్రమంతటా జాతీయవిద్యార్థి సంఘములను నిషేధిస్తూ మద్రాసుప్రభుత్వం ప్రకటన చేసింది.

ఇంతటి అనాలోచితపు పని మరొకటి వుండబోదు.

విద్యార్థుల పైనంటిన హక్కులు సాధించుకోటానికి, విద్యార్థిజీవితమును సుఖమయం చేసుకోటానికి, జాతీయ విజ్ఞానమును పెంపొందించుకోవటానికి కృషిచేసేవే జాతీయవిద్యార్థి సంఘములు.

జాతీయులైనందున, పైపెచ్చు మార్క్సు దృష్టిగలవారు కూడా చూపుతారు. అంతకు మినా వారు చేసినపాపమేమి?

ఏ జాతీయత యీనాడు ప్రపంచమంతటా అపూర్వ నాజీ వ్యతిరేక శక్తులను స్వాతంత్ర్య సంపాదనకు పురికొల్పుతున్నదో, అట్టిస్వతంత్ర జాతీయతే వీరి ఆశయము.

ఇటీవల గుంటూరులోను, మద్రాసులోను జరిగిన జాతీయవిద్యార్థి సభల తీర్మానాలుగాని, ఉపన్యాసాలుగాని ఏ రాజద్రోహమును, దేశద్రోహమును ప్రకటించలేదు.

వారి కార్యక్రమమంతా బహిరంగమే దాపరికమేమీలేదు.

ప్రభుత్వాజ్ఞ సంఘాలను నిషేధించగలదు; కాని సంఘీయుల ఆత్మలలోరగుల్కొనుచున్న దేశభక్తిని నిర్మూలించగలదా?

పైపెచ్చు యీ నిషేధాజ్ఞ విద్యార్థులను రెచ్చగొట్టిన దవుతుంది. వారితో కయ్యానికి కాలు దువ్వటమే అవుతుంది. సామ్యవాతావరణం నెలకొల్పవలసిన యీ సమయంలో విద్యార్థుల హృదయాల కలవరపరచటం తగదని ప్రభుత్వమునకు మా విజ్ఞప్తి.

ప్రభుత్వముపై ఒత్తిడితెచ్చి జాతీయ విద్యార్థి సంఘములపై నిషేధము తొలగించుటకు అన్ని ప్రజాసంఘాలు, పార్టీలు కలిసి ఆందోళన చెయ్యాలని మా హెచ్చరిక.

ఆర్. యస్. పండిట్.

అపూర్వ దేశాభిమాని, స్వాతంత్ర్య వీరుడు, కాంగ్రెసు వాలంటీర్ల నాయకుడు, జవహరిలాల్ బావమరది ఆర్. యస్. పండిట్, తన 51 వ సంవత్సరంలోనే, తన జీవితాశయమగు భారతస్వాతంత్ర్యం సాధింపబడకముందే మరణించాడని తెల్పుటకు చింతిల్లుచున్నాం.

పోష్టుమెన్సు లోయర్‌గ్రేడ్‌స్టాఫ్ సంఘం.

12 వ వార్షికోత్సవం ఫిబ్రవరి 6 తేదీ నెల్లూరులో జరుగును. తెలుపుకు మావరం పెండెంటుగారికి వ్రాసియున్నాము. అప్పక లభించగలదు. కావున సభ్యులెల్లరు విచ్చేయవలెను. తక్కినవివరములు వచ్చేవారం—

అంతసేయులు.
జాయింట్ కార్యదర్శి.

ఎలపలాటా - దాపలాటా

వ్యంగ్య వచన :

కొత్తఒకవింత పాతఒకరోత. అనిసామెత. ఈ 'వింత' అనేశబ్దం కొత్తను బాగావ్యక్తంచేయక పోయినప్పటికీ రోతకంటే ఎన్నోరెట్లు మంచిదని వొప్పుకోవాలి; చూడండి. ప్రతివ్యక్తికీ కొత్తవస్త్ర మంటే ఇష్టం. కొత్తచెప్పులన్నా, కొత్తగుడ్డలన్నా కొత్తరాజకీయాలన్నా, కొత్తనాయకులన్నా ఎగబడతారు. "ఓల్డుఈజ్‌గోల్డు" అనేమాట తెలుగువాళ్ల ఒకవస్తువిషయంలోతప్ప మరిదేనికి వర్తింపజేయటంలేదు.

• • •

ఈయుద్ధంవచ్చినాక చెప్పలేను. గుడ్డలకు కరువొచ్చినా కొత్తరాజకీయాలకూ, కొత్తనాయకులకూ కరువురాలేదు. ఎందుకంటే హిందూదేశం మొదటినుంచీ త్యాగానికి ప్రసిద్ధికెక్కింది. శిబి, దధీచి, బలిచక్రవర్తి మొదలుకొని ఈనాటి ఇర్లికామేశ్వర్ వరకూ త్యాగంచేయటంమూలానవచ్చే ప్రతిఫలితం ప్రతిఒకరోస్తున్నారు; అన్నంలేనివారు; అన్నంలేకుండా ఎట్లాబతుకుతారు? అనకొందరకు తర్కించే యవచ్చు; ఎందుకుబతకలేరూ? అంటానునేను. మనరుషులు గాలి పీల్చికాకుండా, తిరింగ్రికలేదా? అలాంటప్పుడు విద్యాకుచెందిన కామేశ్వర్లు ప్రతిఫలం తిని బ్రతుకుతున్నారంటే ఎందుకు ఆశ్చర్యపడాలి?

• • •

ఐతే కమ్యూనిష్టులు ఏమిత్యాగంచేశారని అడగవచ్చును? ఏమిచేయలేదు? అంటానునేను. చాలామంది కమ్యూనిష్టులు తమఆస్తిఅంతా పార్టీకి ఇచ్చివేశారు. ఇంకాచాలామంది పార్టీ అప్పీలుచేసినప్పుడెల్లా వేలకువేలు చందాలుయిచ్చారు—తమకుర్చీలతో తిరుగుతూతిరిగి బుర్రకథలుచెప్పారు. ఉపన్యాసాలుఇచ్చారు. ఇస్తున్నారు. ఇంకా యివ్వబోతున్నారు. ఇండియాకు ఈనాటిపాలసీఏది? ఈనాటి స్లోగన్‌ఏది? అంటే కమ్యూనిష్టులు చెప్పవలసిందే; ఇవన్నీకూడా ప్రజలదగ్గరనించి దిమ్మతీసుకొని చెప్పినవికావు; వాళ్లుచెప్పిన బుర్రకథలకు కథకు సహాయులుతీసుకున్నా ఇదివరకు వేలుఆర్జించేవాళ్లు ఇదింత త్యాగంగాక మరేమిటి?

• • •

చెడు తలకెక్కినంతత్వరగా మంచి తలకెక్కదంటారు. అందుకనే కామాలు లోకం మరమ్మతు చేయాలని బయలుదేరినవారికి కష్టాలుతప్పవు. ఏసుక్రీస్తు అంతటివాడు శిలువ ఎక్కలేదా? ఇకమన కామేశ్వర్లనగా ఎంత? అందుకనే కాంగ్రెస్సు ఎక్కడమీటింగులు పెట్టుతున్నా దుండగీండ్లు, పంచమాంగదళంవారూ ప్రత్యక్షమవుతున్నారు; మాట్లాడనివ్వకుండా ప్రశ్నలువేస్తున్నారు; కుంచోనివ్వకుండా రాళ్లువేస్తున్నారు; ఐనా మనకామేశ్వర్లు చూపిస్తున్న ఓర్పు ప్రశంసనీయం!

• • •

ఐతే ఓర్పుకుకూడా ఒకహద్దువున్నది! ఒంటెకుకూడా కొంతబరువువేసినతర్వాత పైనఒకగడ్డిపోచవేసినా నడుము విరుగుతుందట. మనవాళ్లమాత్రం ఎంతకాలమని ఓర్చుకుంటారు? మీటింగుపెట్టటానికి రెండుమూడు రోజులుక్రిందనుంచే ప్రయత్నాలు చేసుకుని, చోటుకూడా తమకు అనుకూలమైంది నిర్ణయించుకుని, తగుబందోబస్తుతో మీటింగుపెడుతున్నారు. ఇప్పుడు దుండగీండ్రులబలు సాగటంలేదు; అందుకనే వాళ్లు గోలపెడుతున్నారు—మమ్మల్నికొట్టుతున్నారనీ. కర్రలు తీసుకవస్తున్నారనీ; చూడండి, న్యాయం?

• • •

బిట్లూ పరిస్థితుల్ని బయించినవాడే ప్రపంచంలో నెగ్గుతాడని శాస్త్రం చెప్పుతున్నది. అంటేతే, ఆత్మరక్షణ ధర్మమని అన్నిదేశాలూ, అన్ని మతాలు చెప్పుకున్నవి అనుకుంటాను. అలాంటప్పుడు కమ్యూనిస్టులు ఆత్మరక్షణకోసం తగుబందోబస్తు ఎందుకు చేసుకోకూడదూ? అదికాక వాళ్లచేస్తున్న నేరమేమున్నదీ? ఉపన్యాసాలు ఇస్తున్నారు. ఇష్టమైతే వినండి, లేదా ఆ దారులకు రాకూడండి! అంతేకాని సభకువచ్చి కుంటిప్రశ్నలు వెయ్యటంలో అర్థమేముందీ?

• •

ప్రశ్నలకు ఎందుకు జవాబులివ్వకూడదంటారు కొందరు విషయం తెలియనివాళ్లు అలాంటివాళ్లు కమ్యూనిష్టుపార్టీ అంటే దిల్లరమ్మలరపార్టీ కాదని తెలుసుకోవాలి: వాడికి గవర్నమెంటు మాదిరిగా పాలసీ ఉంది; వక్కా గవర్నమెంటు పద్ధతిమీద నడిచేపార్టీ ఇండియాలో ఏదన్నా ఉన్నదా అంటే కమ్యూనిస్టుపార్టీ అనే చెప్పాలి. ఎసెంబ్లీలో మాదిరి సీ. దర్శన ఏ ప్రశ్న వేయటానికివీలులేదు. రెండుమూడురోజులు ముందుగా నోటీసుపంపాలి. అలాగే కమ్యూనిష్టులకుకూడా పంపితే పైనించి జవాబు తెప్పించి మీకు చెప్తారు; ఇది ఉపన్యాసకుడికి తెలియక కాదు; పార్టీ డిసిప్లిన్ అలాంటిది.

ఈ ఒక్కవిషయంలోనేకాదు ప్రతివిషయంలోనూ గవర్నమెంటుపాలసీకి కమ్యూనిష్టులకి—అంటే గవర్నమెంటు మాట్లాడితే వీళ్లూ మాట్లాడతారని కాదు నా ఉద్దేశం; సైనరాయి పిట్టబ్యాటిక్ కౌన్సిలులో ఏమిజరుగుతున్నదో కాననివాళ్లకు తెలుస్తున్నదా? అలాగే కమ్యూనిష్టుమెంబర్లకు తెలియదు. తెలియవలసిన ఆవసరంకూడా లేదువాళ్లకు. పంచిపెట్టించేవారుండగా కూర్చునితినటం, మేమేంచుకుంటామని తెలివితక్కువవారుకావ్యఅనడం; మనని గురించి ఆలోచించేవారుండగా మనమెందుకు ఆలోచించాలి?

• • •

అధికారం ఎప్పుడూ ఒక్కడే ఆలోచించటంలో సుఖముంది. నలుగురు నాలుగువైపులలాగితే ఒక్కలాగించిన విస్తరిలాగా అవుతుంది ప్రతివిషయమూ. అందుకనే కమ్యూనిష్టుపాలసీ ఈనాడు దేశానికి చాలాఅనుకూలంగావుంది. అందుకనే వాళ్లను ఏప్రశ్నవేసినా ఒక్కటే సమాధానం వస్తుంది—ఒక్కటేబదులే వస్తుంది; బెంగాల్‌లో అందికరువు ఎందుకు వచ్చిందంటే 'హక్కు మినిస్ట్రీ' అని జవాబు. జాతీయప్రభుత్వం ఎందుకు రాలేదంటే కాంగ్రెసూ-లీగూ కలవలేదని జవాబు. ఇవి మాకు పెల్‌గారి సమాధానాలతో కలవవచ్చు. గొప్పవారు ఒక్కవిధంగానే ఆలోచిస్తారన్నారు ఒక గొప్పవాడు; రేపు ఆ జాతీయప్రభుత్వమే వస్తే ఈ కామ్రేడ్ జోషీయే మాక్సువెల్ స్థానంలో ఉండడని ఎవరుచెప్పగలరు?

—సారథవలన.

పుస్తక పరిచయం

అఖండ హిందూస్థాన్.

రచయిత: అంసాటి సూర్యనారాయణరావు.
పబ్లిషర్సు: ఆకాశవీర్, ఇస్లాపల్లివారి వీధి, తెనాలి.


భారతదేశమును కలవరపెట్టుచున్న "పాకిస్థాన్" అను ప్రధానసమస్యగురించినపుస్తకం. సైనారటీ సమస్య పరిష్కారమునకు పాకిస్థాన్‌పేర దేశవిభజన వినాపేరుమార్గంలేదని ఆన్నాఫ్వర్యకులు కేకలువేయుచున్నారు. కాని నిజంగా పాకిస్థాను దేశవసరాయకమేనా?, మహమ్మదీయుల అభ్యుదయానికే ఆనర్థదాయకమని రచయిత సహేతుకంగా రుజువు చేశారు.

పాకిస్థాన్‌పేర దేశాన్ని రెండుగా విభజించటం జరిగితే, హిందూ, ముస్లిం దేశీయులజనులు వ్యక్తి పెంపు, మహోన్నతికై పోటీపడుతూ, ఇంపీరియల్ రాజ్యములుగా పరిణమించి, ఎందరులు కయ్యానికి కాలుదువ్వుకుంటూ, ప్రజాశ్రేయస్సునువీడి మారణయంత్రనిర్మాణములో నిమగ్నమైతే, సామ్రాజ్యవాదులు దారితీసి, దేశమంతహిందూ లేక ముస్లిం ఏకవ్యక్తాధిపత్యంక్రిందకేపోవటం జరుగుతుందని, ఆనాడు మైనారిటీసమస్య మరి పుగ్రరూపం తాల్చుతుందని; కావున మైనారిటీసమస్య పరిష్కారమునకు పాకిస్థాన్ నివిధంగానూ మార్గంకాజాలదని రచయిత 'జిన్నా-మజార్' భావమును ఖండించారు. చారిత్రకంగా భారతదేశం ఒకజాతియని; వివిన్నమతములు వున్నంతమాత్రాన, విభిన్నజాతులు కానేరవని సహేతుకంగా రుజువు చేయుటయేగాక, హిందూ-ముస్లిం ఐక్యతయానికి అవిభాజ్యభారతావనియే కారణమని చాటుతుంది యీగ్రంథం.

హిందూ-ముస్లిం విభేదాలు వృద్ధిపొందుటకు బ్రిటిషుసామ్రాజ్య రాజనీతిజ్ఞత మూలకారణమని రుజువు చేసి, బ్రిటిష్‌సామ్రాజ్యాధికారం భారతదేశమునుండి తొలగినంతనే హిందూ-ముస్లింసమస్య సవ్యంగా పరిష్కృతమవుతుందను గాంధీజీ, నెహ్రూ అభిప్రాయాలను బలపరిచారు రచయిత.

70 పేజీలు పుస్తకంలో, ఇంతపెద్ద సమస్యను ఆమూలాగ్రంగా చర్చించటం దుస్సాధ్యమే అయినా ఉన్నంతలో పాకిస్థాన్‌వల్ల పలువురు మహమ్మదీయ పెద్దల, సంస్థల అభిప్రాయాలతోనూ కూడివున్న యీపుస్తకం మహమ్మదీయ ప్రజాసామాన్యములో వ్యాప్తిపొందితే పాకిస్థాన్ నిజస్వరూపం బోధపడగలదని ఆశించవచ్చు.

—తేయసేన్.



— విమర్శకుడు —

ధాన్యం ధరలు

కొత్తవడ్లసంగాతిక ఇంకా వివరాలేమీ తెలియలేదు. రిక్విజేషను, ఆక్విజేషను లేకుండానే రైతులు మామూలుగానే అమ్ముతారు అనేమాటహెచ్చున్నారు స్థానికాధికారులు. కావున మార్కెటుకు అట్లనే జరగవచ్చు. ధరలు బియ్యం బస్తా 1కి గవర్నమెంటు రేటు రు 18-2-0 అయితే పెరిగేమాటనేమి కనుపడటంలేదు. జనవరి 1 తేదినుండి జిల్లాలో ఏప్రాంతానికిగాని వడ్లు, బియ్యము, తీసుకపోవాలంటే పరిమిట్ ఆక్కరలేదని ఉత్తర్వుచేసినందున జిల్లాలో సప్లయికి లోపాయికారిగా ధరచెక్కింది. పాతవడ్లు రు 155 లు. కొత్తవిరు 142 లు ధరగలిగియున్నవి.

ఈ కారణంతో బజారులో బియ్యపు వర్తకులవద్ద బస్తా 15 రు 18-2-0 లకు బిల్లున్నూ, రు 22-0-0 లవరకు ధరయున్నూ కలిగియున్నది. కో ఆపరేటివ్ స్టోరులలోమాత్రం బస్తా 13 18-2-0 లకే దొరుకుతుంది.

గవర్నమెంటు ఉద్యోగుల కోఆపరేటివ్ స్టోరుకు పాత బస్తా 18 రు 18-10-0 లు, నిమ్ము 0-8-4లు అని బోర్డుపెట్టినది ఏమిటది; అని పి. వి. రమణయ్య అనేవ్యక్తి మాకు వ్రాస్తున్నారు. విచారించగా ప్రభుత్వోద్యోగుల కో-ఆ. స్టోరువారుమాత్రం బజారులో బియ్యం కొంటున్నారట. అందువల్ల హెచ్చురేటున్నదట. ఇతర స్టోరులవారుమాత్రం ధాన్యం కొనుగోలు అధికారుద్వారా కొంటున్నారుగనక రు 18—2—0 లకే ఇవ్వగలరని తెలుస్తున్నది. ప్రభుత్వోద్యోగుల కో.ఆ. స్టోరువారుమాత్రం ఎందుకు బజారులో కొంటున్నారో అర్థంకావటంలేదు?

కాలేజికమిటీ-దావాలు

ఒకపాతవిద్యార్థి అఫిషల్ డిప్లొమామునసబ్ కోర్టులో దావావేయగా పాతవిద్యార్థిసంఘం ఎన్నికలు నిలుపాలని, కాలేజికమిటీ అంగనిర్మాణమును మార్చరాదని, 30-12-43 తేదిన తాత్కాలిక యింజంక్షన్ ఇవ్వబడెను. తరుగ ప్రతివాదులనువిని అడిషనల్ జిల్లామునసబ్ దేవదాస్ యం. ఏ. బి. యల్. గారు వరుసవుత్తరువును 15-1-44 తేదిన రద్దుచేస్తూ "కమిటీకి 4 గు నుండి 6 గురు సభ్యులను పెంచటానికి అధికారముంటే-అదేకమిటీకి 6 నుండి 4 గురు చేయటానికి ఎందుకు అధికారముండదో నాకు అర్థంకావటంలేదు" అంటూ కొట్టివేశారు. దీనిలో పాతవిద్యార్థిపక్షమున యస్. యస్. కృష్ణమూర్తి, కాలేజికమిటీపక్షమున శ్రీరామయ్యపంతులు, వెంకటసుబ్బారెడ్డిగారలు వాదించిరి—

ట్రైబ్యునల్ బీసీషను ఏకారమను తాత్కాలికంగా నిలుపుదలచేయుమని పాతవిద్యార్థి సంఘం యిచ్చు ధర్భ్య (కొనసా 6-వ పేజీ చూడుడు.)

మార్క్సిజమును మంటగలిపిన మహాఘాతకుడే స్టాలిన్

కొమింటార్న్‌రద్దు – అంతర్జాతీయ గీతముకు స్వస్తి – చివరకు యీనాడు మార్క్సిజముకు మూలాధారమైన వర్గ కలహ సిద్ధాంతముకే వుద్వాసనం !

1941 జూన్ 22. నేటి ప్రపంచ యుద్ధ గమనంలో గమనించదగిన ఒక ప్రధాన సంఘటన జరిగిన రోజు. నాజీ జర్మనీ సోవియట్ రష్యాపై దమ్మానికి కాలుదువ్వినరోజు అది. స్వస్వాతంత్ర్య రక్షణకు సోవియట్ రష్యా, కామ్రేడ్ స్టాలిన్ నాయకత్వమున పూనుకుంది. అందువల్లనే అది సోవియట్ స్వాతంత్ర్య యుద్ధం.

"నా శత్రువుయొక్క శత్రువు నాకు మిత్రుడే" అనురాజనీతి ననుసరించి, బ్రిటిష్ సైన్యాధిపతులు, చర్చిల్ నాయకత్వమున, సోవియటిజంపట్ల యెంత వైరుధ్యం వున్నప్పటికీ, దాన్ని కడుపులోనే పెట్టుకొని, "రష్యా మామిత్రదేశం. రష్యాకు అన్ని విధముల సహాయం చేస్తాం" అని చాటారు. ఒక మాసం రోజులలో "ఆంగ్లో - సోవియట్ పరస్పర సహాయసంధి" జరిగింది. అది ఒక యుద్ధకాలములో మాత్రమేగాక, యుద్ధానంతరం, 20 సంవత్సరాలవరకూగూడ అమలులో వుంటుంది. ఆ సంధిలో గమనించదగ్గ క్లాజు ఒకటివుంది. అది "ఒకరి అంతరంగిక వ్యవహారాలలో మరొకరు జోక్యం కల్పించుకోరాదు" అనేది. ఈ సూత్రం ప్రకారం ఇక రష్యాయే దేశములో - ముఖ్యంగా బ్రిటిష్ సామ్రాజ్య భాగమైన ఏదేశవ్యవహారాలలోనూ - జోక్యం కల్పించుకోలేదు.

'అనుభవంలో:'

టెక్నికల్‌గా రష్యా రాజ్యం జోక్యం కల్పించుకోకపోయినా, రష్యా పాలసీ కనుగుణ్యంగా, కమ్యూనిస్టుపార్టీలను, మాస్కో కేంద్రంనుంచి, కామ్రేడ్ డిమిట్రాఫ్ నాయకత్వమురక్షి, నడుపుతున్న "మూడవ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్" అనబడు కొమింటార్న్ వుంది. అది వివిధ దేశముల అంతరంగిక వ్యవహారములలో జోక్యం కల్గించుకొని, వివిధదేశ ప్రజావిప్లవోద్యమాలకు రూపురేఖలిస్తూ, నాయకత్వం కట్టింది. అంచేత టెక్నికల్‌గా రష్యా ప్రభుత్వం జోక్యం లేకపోయినా, రష్యా ననుసరించే కొమింటార్న్ జోక్యం వుంటూనే వచ్చింది. ఈ రహస్యాన్ని మిత్రనాయకులు రూజ్‌వెల్టు, చర్చిల్ ప్రభృతులు తెలుసుకొన్నారు. ధనికవాదుల పెత్తనాన్ని ప్రశ్నిస్తూ వివిధ దేశాలలోనూ కార్మికవర్గముల పార్టీలు తల యెత్తినాయి. అవి యేనాటికైనా ధనికవాదముకు ముప్పుతెచ్చిపెట్టక తప్పదు అని గుర్తించారు. కార్మిక విప్లవోద్యమాలను త్రుంచి వేయుటకు మార్గమేది అని వారుయోచించిన దాని పర్యవసానమే "కొమింటార్న్ రద్దు (ఆత్మహత్య)" అని నేడు బాహాటంగానే విదితమైంది.

కొమింటార్న్ హత్యకు నాంది.

కొమింటార్న్ హత్యమాటలలో జరిగిందంటే నమ్మగలమా? అందుకు యెంతటి వొత్తిడివచ్చి యుండాలి ? 1942 ఆగస్టులోనే రష్యాకోరే రెండవ రంగం ప్రారంభిస్తామని చర్చిల్ మాట యిచ్చాడు గానీ, మాట నిలబెట్టుకోలేదు. రష్యాకు అంతర్గంగా "అప్పు - కవులు" క్రింద సాయంచేస్తామని అమెరికా మాటయిచ్చియూ అందరు అనుకున్నంతగా సాయం పంప లేకపోయింది. పైపెచ్చు పంపిన సాయమును స్వీకరిస్తూ రష్యాకృతజ్ఞతయైనా తెల్పుటలేదని మాస్కోలోని అమెరికా రాయబారి కేకవేశాడు. వేరొకవంక యుద్ధరంగంలో, అకాలమందు రష్యా అశేషశక్తి సంపత్తులు వొడ్డి, అపూర్వ త్యాగాలు చేయవలసివస్తున్నది. ఆహార పదార్థాలు అమెరికానుంచి దిగుమతియితేనే రష్యా జీవించగలదు అనే జీవచ్ఛవస్థితికి వచ్చింది యుక్రేనును కోల్పోయిన రష్యా.

ఇట్టి పరిస్థితులలో మిత్రనాయకుల సాయం యెంతో అవసరమైంది రష్యాకు. అర్థించింది; ప్రాధేయపడింది. కానీ మిత్రనాయకులు సాయం చెయ్యాలంటే అనేమాట అనకుండా అంతాసాయం

4—6—43 జమీన్‌రైతు సంచికలో 'ధనికవాదంతో సోషలిజము సయ్యాటలాడును(?)' అను శీర్షికక్రింద "సోషలిస్టు దేశంగావున్న రష్యా సామ్రాజ్యవాద, ధనికవాద ప్రభుత్వాలతో చేతులు కలపటం అంటే విప్లవోద్యమాలకు అకాలోత్పత్తిగా(?) వుండటమేనేమో(?), అట్టిపుద్యమాలకు వెన్నెముక విరుగుటయే అన్నమాట" అని వ్రాశాము. అనాడు మామాటను కమ్యూనిస్టు పెద్దలు పరిహసించారు. నిజం నిలకడమీదగాని తెలియదు అన్నట్లు, అనాటి మామాటల సత్యం యీనాడు ప్రకటితమైంది.

మీకే అనుమాటలతో కాలంవెళ్లబుచ్చుతూ [కోంనార్] వచ్చారు. సోవియటిజం, నాజీజం రెండూకూడా సామ్రాజ్య వాదముకు గర్భశత్రువులే గదా మరి:

పాచికపారింది.

సామ్రాజ్యవాదుల పాచిక పారింది. రష్యా గొంతులోతు సంగ్రామ వూబిలో దిగింది. యిక తప్పుకోజాలదు. ఆ వూబినుండి జయప్రదంగా బయటపడాలంటే మిత్రనాయకుల పంకకు చిరిగి నీవేసిన్న యిక ఒకరం తెలుగ మనే దీనాలాపంచేయవలసినంతటి స్థితికివచ్చింది. అట్టి సమయంలో ప్రెసిడెంటు రూజ్‌వెల్టు ద్వారా మార్షల్‌స్టాలిన్‌ను "కొమింటార్న్ రద్దుచేయించండి" అని అడిగించిందట ధనికవాదము. తనవునికికే చేటువచ్చి కూచున్న సమయంలో, కొమింటార్న్‌ను అంటి కాచ్చుంచే ప్రయోజనమేమి ? అని స్టాలిన్ యోచించాడు. కొమింటార్న్ అవసరం రష్యాకు 1922 తోనే తీరిపోయింది. అదివుంటమల్లా అంతర్జాతీయ రంగంలో రష్యాకు ప్రమాదకరమే. అది పోతినంత రష్యాకుచేకూరే నష్టంలేకపోగా, మిత్రలాభం వుంటుంది అని శష్కా(?) దృక్పథంలో స్టాలిన్ యోచించాడు. "కొమింటార్న్ రద్దుకావాలి" అని పట్టుపట్టినాడు, రాజు తలమకుంచే చెప్పులకు కొరతా అన్నట్లు స్టాలిన్ మాటంటే అది జరిగితీరాలసిందే ఇష్టంవున్నా లేకపోయినా. అన్ని కమ్యూనిస్టుపార్టీలు తలలూపాయి. ఒక్కరాత్రితో కొమింటార్న్ ఆత్మహత్యచేసుకుంది.

అంతర్జాతీయతపోయి నాజీ అనుకరణకు దిగింది.

కొమింటార్న్‌రద్దు అవటంతో ఉన్న కొద్దిపాటి అంతర్జాతీయ కార్మిక దావ్యక్తలనుగూడ విసర్జించేశారు. కార్మిక సాంప్రదాయమునుగూడ విడనాడారు, "అంతర్జాతీయ కార్మిక విప్లవగీతము" కుపుద్వాసనం చెప్పేశారు. అంటే అంతర్జాతీయ కార్మికులతో రష్యాకు యేలాటి సంబంధమూలేదు యెవరికివారే యమునాతీరే అని చాటినాడు మార్షల్ స్టాలిన్.

అంతటితోనైన ఆగక, సామ్రాజ్య చెలిమి సమ్మోహితుడై, ఏదుస్తులు ధరించితే, 1917లో చేతులారా, జార్‌సేనానులను చంపించాడో, ఆ జారిస్టు చిహ్నములగు దుస్తులను ధరించి, వింత గొల్పునట్లుగా టెహరాన్ సమావేశముకు హాజరయ్యారు. కమ్యూనిస్టు సాల్యూట్‌ను విసర్జించి, నాజీ సాల్యూట్‌ను అనుకరించారు (ఫోటోకి నమోనాంతరంగా చేయసాగటం).

ఇవన్నీ బాహ్యలక్షణాలు; అంతరార్థం పరిశుద్ధంగానేవుంది. యుద్ధ తంత్రంగా మాత్రమే యివన్నీ అనుసరిస్తున్నారు అని మన కమ్యూనిస్టు ధయ్యాలు మార్షల్‌స్టాలిన్‌ను సమర్థించ ప్రయత్నించవచ్చు.

మార్క్సిజమునే మంటగలిపాడు.

కానీ బండారమంతా నేటికి బయటపడింది. సోషలిజం పేరు పెట్టుకొన్న సినార్ మసోలినీ యేవిధంగా పెత్తందారై, ఫాసిస్టుగా అనాడు మారినాడో.. యీనాడు స్టాలిన్ అదేవిధంగా గాకపోయినా, కొద్ది మార్పులతో విపరీతంగా మారిపోయినాడు. అమెరికా కమ్యూనిస్టు "ఎర్ల్ బ్రౌడర్" వుద్వాసన రహస్యం బయటపడింది. నర్వస్స్టాటి నందుకు ప్రపంచ కార్మికకోటి ఆయనను ధన్యవా

దాలు అర్పిస్తూ, ధనికస్వామ్యమును ఘాటించుకోవాలి.

ఏవర్గ పోరాటముపై "మార్క్సిజం" ఆధారపడివుందో, అట్టి మార్క్సిజముకు ప్రాణప్రదము అయిన వర్గపోరాట సిద్ధాంతం పనికిరాదు అనేశాడు మార్షల్ స్టాలిన్. వర్గసామరస్యం ద్వారా. అంటే ధనికవారుల దర్శకత్వాన్ని కార్మికులు అంగీకరించుటద్వారా, సమాజమును మరామతు చేయవచ్చు నన్నాడు. అంటే కార్మికులు, కర్షకులు అన్నిదేశాలలోనూ విప్లవమార్క్సిస్టువంటా అనిపించుకొన్న బోల్షివిక్ మార్గమును విడనాడి, విప్లవ ప్రతీఘాతుకమైన "మెన్షివిక్ పంథా" ననుసరించాలన్నమాట. ఒక్కమాటలో చెప్పాలంటే "మార్క్సిజము పేరుతో పెత్తనానికి వచ్చి, సామ్రాజ్య చెలిమివ్యామోహితుడై, దన్ను మిన్నుగానక, మార్క్సిజమునే మంట గలిపిన ప్రపంచమహాఘాతకుడయ్యాడు మార్షల్‌స్టాలిన్."

విడుదలైన విశాఖజిల్లా రైతునాయకుల దీక్ష

బందాపూర్ జైలునుంచి డిశంబర్ 30 తేదీన విడుదలైన రైతు నాయకులు సిద్ధారాయణ (లచ్చన్నగారి సోదరులు) పార్వతీశం, అప్పలస్వామి గారలు విశాఖపట్నంలో ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ఆఫీసుకువిచ్చేసి, కమ్యూనిస్టులు జరుపుచున్న రైతాంగ ద్రోహ ప్రచారమును అరికట్టు విషయమై రైతునాయకులు లక్ష్మీనారాయణ, భారతీదేవి, వెంకటసుబ్బయ్యగారలతో చర్చించారు. జైలులోని రైతునాయకులు బాలిరెడ్డి, ఒబులరెడ్డి మున్నగువారంతా రైతుసంఘమును పునరుద్ధరించాలనే అభిప్రాయాన్ని తెల్పినారు.

జైలులో వాడా సుబ్బారావు, గొట్టిపాటి బ్రహ్మయ్యగారు మొదలగు జాతీయ నాయకులంతా కమ్యూనిస్టుల దేశద్రోహ విధానమును తీవ్రముగా విరసించుచున్నారని తెల్పినారు. —మా. వి.

నెల్లూరు వినాయక సినిమాలో



Distributors:

Famous Films Circuit,
Nellore - Bezwada.

✻ స్వతంత్ర భారతము !!! ✻

భారతదేశము స్వతంత్ర భారతముగా భావింప బడుటకు ఆంగ్లేయ ప్రభుత్వమువారి నిర్మాణ కార్యక్రమము పెట్టిరి ?

ఆంగ్లేయ ప్రభుత్వమువారు వెనువెంటనే భారతదేశమును స్వతంత్ర భారతముగ చాటి భారతజాతీయ ప్రభుత్వమును (Indian National Government) నెలకొల్పవలెను. ఇది భారతీయులకే గాక సంయుక్త దేశములందలి ప్రజల యుద్దేశమని కూడ మనకు విదితమే. ఈ ఉద్దేశము ఆంగ్లేయులలోగూడ పెక్కుమందికి గలదని నేను స్పష్టముగ చెప్పగలను.

ఆంగ్లేయులు భారతదేశమును స్వతంత్రముచేసిన యెడల యిప్పటి మనదేశపు పరిస్థితియు యుద్ధ పరిస్థితియు తప్పక మంచి మార్పులను పొందును. యుద్ధముచేయుటకు భారత జాతీయ ప్రభుత్వము సర్వవిధముల సహాయపడగలుగుటకు సందియములేదు. ఎంత త్వరలో జాతీయ ప్రభుత్వమేర్పడునో అంతమేలు అధికారముననే ఆంగ్లేయులకు సమకూరగలదు. అట్లుచేయుటవలన వారికేమియు నష్టము కలుగదు. వారికి నష్టము రాకపోవుటయేగాక ఆంగ్లేయులకే గాక మన సంయుక్త రాజ్యముల కంతకును మిక్కిలి మేలు కలుగును. స్వరాజ్యమొసగిన యెడలవారు భారతదేశమునందలి 40 కోట్ల ప్రజల మన్ననల వడయుటయే గాక మిత్రమండలివారి ప్రేమకుగూడ పాత్రులగుదురు. నేటి యుద్ధములో విజయులగుట యేగాక చరిత్రలో సువర్ణాక్షరములతో లిఖించబడు అధ్యాయమును సువర్ణాక్షరములతో లిఖింపజేసికొనగలుగుదురు. స్వతంత్ర భారతదేశమప్పుడు తమ అంతరంగిక మనస్పర్థలను వదలుకొని ఏకమై జాతీయ ప్రభుత్వమును చిరముగ నెలకొల్పుకొనగలదు. స్వపరిపాలన మొసగిన తర్వాతగూడ భారతీయులు తమలో తమకుగల వైరములను రూపుమాపుకొని జాతీయ ప్రభుత్వమును నెలకొల్పలేని ఆ తప్పిదమువారిది కాక భారతీయులదగును. అప్పుడువారు తమ కర్తవ్యమును నెరవేర్చిన వారగుటయేగాక వారి ప్రభుత్వము చిరముగ నిలువబడి భారతదేశముమీద ఎక్కువ అధికారమును గౌరవమును సంపాదించుకొనగలదు.

